వినాయక నిమజ్జనోత్సవాలు ప్రారంభం

- ప్రత్యేక పూజలు అందుకున్న గణేశుడు
- శోభాయాత్రలో అలరించిన నృత్యాలు
- పోటాపోటీగా లడ్డూల వేలం
- పకడ్బందీగా పోలీసు బందోబస్తు

భిక్కనూరులో వినాయక నిమజ్జనంలో పాల్గొన్న విద్యార్థులు

సురాయిపల్లిలో భక్తుల సందడి

గోపాల్‌పేటలో అన్నప్రసాద వితరణలో పాల్గొన్న భక్తులు

బిచ్కుందలో నిమజ్జనానికి తరలుతున్న వినాయకుడు

లింగంపేటలోని ఆదర్శ యూత్ వినాయకుడు

లింగంపేటలో యువసేన గణేశ్ మండలి, పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకులు

నాగిరెడ్డిపేట మండలం పోచారం గ్రామంలో నృత్యం చేస్తున్న చిన్నారులు

బాన్సువాడ/ భిక్కనూరు/ లింగంపేట/ నాగిరెడ్డిపేట/ కామారెడ్డి/ బాన్సువాడ రూరల్, సెప్టెంబర్ 15: జిల్లా వ్యాప్తంగా కొలువుదీరిన పలు వినాయకులు ఆదివారం నిమజ్జనానికి తరలాయి. తొమ్మిది రోజులపాటు భక్తుల పూజలు అందుకున్న గణనాథుడిని ప్రత్యేక వాహనాల్లో గంగమ్మ ఒడికి తరలించారు. శోభాయాత్ర కోసం రథాలను అందంగా ముస్తాబు చేశారు. రథాలకు లైటింగ్ ఏర్పాటుచేశారు. రథాల ఎదుట యువకులు ఉత్సాహంగా నృత్యాలు చేశారు. భజన కార్యక్రమాలు కొనసాగాయి. గణేశుడి చేతిలో పెట్టిన లడ్డూలకు వేలం నిర్వహించగా.. దానిని దక్కించుకునేందుకు భక్తులు పోటీ పడ్డారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం గ్రామంలో చిన్నారుల నృత్యాల మధ్య నిమజ్జన శోభాయాత్ర నిర్వహించారు. గ్రామ శివారులోని పోచారం ప్రాజెక్టులో వినాయకుడిని నిమజ్జనం చేశారు. గోపాలపేటలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో ప్రతిష్ఠించిన వినాయకుడి వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు వచ్చి ప్రసాదాన్ని స్వీకరించారు. కామారెడ్డి బల్దియా పరిధిలోని దేవునిపల్లి విద్యుత్‌నగర్ కాలనీలో శ్రీగణేశ్ మండలి ఆధ్వర్యంలో ఆదివారం సామూహిక కుంకుమార్చన, లలిత సహస్రనామ పారాయణం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వినాయక శోభాయాత్ర చేపట్టారు. భిక్కనూరులోని చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో ఏర్పాటుచేసిన వినాయకుడిని నిమజ్జనానికి తరలించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు నృత్యాలు చేస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. లింగంపేట మండలంలోని సురాయిపల్లి, ముస్తాపూర్ గ్రామాల్లో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది. నృత్యాలు చేస్తూ శోభాయాత్రను చేపట్టారు. అనంతరం స్థానిక చెరువుల్లో విగ్రహాలను నిమజ్జనం చేశారు. బాన్సువాడ మండలంలోని బోర్లం, హన్మాజీపేట్, దేశాయిపేట్, సంగోజీపేట్, కోనాపూర్, ఇబ్రహీంపేట్ గ్రామాల్లో ఏర్పాటుచేసిన వినాయక మండపాలు, గణేశుడి ప్రతిమలు ఆకట్టుకుంటున్నాయి. లింగంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక మండపాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలకంరించారు. వినాయక మండపాల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మండలంలోని భవానీపేట, పర్మళ్ల, మోతె, లింగంపల్లి, కోమట్‌పల్లి, ఐలాపూర్, బోనాల్, కోర్పోల్, బాణాపూర్, శెట్పల్లిసంగారెడ్డి, సురాయిపల్లి, లింగంపేట గ్రామాల్లో నెలకొల్పిన వినాయక విగ్రహాలు ఆకట్టుకుంటున్నాయి. బిచ్కుంద మండలంలోని రాజుల్లా గ్రామంలో సార్వజనిక్ గణేశ్ మండలి వినాయకుడిని వార్కరీ సంప్రదాయంలో భజన చేస్తూ శోభాయాత్రను నిర్వహించారు. బిచ్కుంద రామ మందిరంలో యువ చైతన్య బాల గణేశ్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లడ్డూను లక్కీ డ్రాలో ప్రణత్ శరణ్, వినాయకుడి ప్రతిమను బుర్రి నిఖిల్ దక్కించుకున్నారు.

రూ.41వేలు పలికిన లడ్డూ..

ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబర్ 15: ఎల్లారెడ్డి మండలంలోని దేవునిపల్లి గ్రామ కాపు పరివార్ వినాయక మండపంలో నెలకొల్పిన గణేశుడి చేతిలోని లడ్డూ రూ.41,111 ధర పలికింది. ఉపాధ్యాయుడు నాగం చిరంజీవులు దానిని వేలంలో దక్కించుకున్నారు. అనంతరం వినాయక శోభాయాత్రను చేపట్టి స్థానిక పెద్ద చెరువులో వినాయకుడిని నిమజ్జనం చేశారు.

కాపు పరివార్ వినాయక నిమజ్జనంలో యువకుల డ్యాన్స్

శ్రీగణేశ్ మండలి వద్ద కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

కామారెడ్డిలో లడ్డూ వేలం

సంగోజీపేట్ గ్రామంలో పూజలు చేస్తున్న భక్తులు

రాజుల్లా గ్రామంలో వార్కారీల భజన

టేక్రియాల్ చెరువు వద్ద నిమజ్జనం కోసం చేసిన ఏర్పాట్లు

కామారెడ్డిలో ట్రాఫిక్ ఆంక్షలు

కామారెడ్డి,సెప్టెంబర్ 15 : కామారెడ్డిలో వినాయక నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 11గంటల నుంచి ఈనెల 18వ తేదీ ఉదయం తొమ్మిది గంటల వరకు ట్రాఫిక్ నిబంధనలు అమలులో ఉంటాయని పేర్కొన్నారు. కామారెడ్డి పట్టణానికి వచ్చే వారు ట్రాఫిక్ ఆంక్షలను పాటించాలని సూచించారు. నిజాంసాగర్ చౌరస్తా నుంచి స్టేషన్ రోడ్ వైపునకు భారీ వాహనాలకు అనుమతి లేదని, చిన్న వాహనాలను అవసరాల నిమిత్తం మాత్రమే అనుమతిస్తామని పేర్కొన్నారు. సిరిసిల్లా రోడ్డు మీదుగా మాచారెడ్డి వైపునకు వచ్చే వాహనాలు సిరిసిల్లా బ్రిడ్జి వద్ద ఎన్‌హెచ్44వైపునకు మళ్లించనున్నట్లు తెలిపారు. రామారెడ్డి, గర్గుల్ నుంచి వచ్చే వాహనాలను గుమస్తా కాలనీ వద్ద జిల్లా పోలీసు కార్యాలయం వైపునకు మళ్లించనున్నట్లు పేర్కొన్నారు. అశోక్‌నగర్ రైల్వేగేట్ వద్ద నుంచి పట్టణంలోపలికి వచ్చే వాహనాను కొత్త బస్టాండ్ వైపునకు వెళ్లాలని సూచించారు. ఆర్టీసీ బస్సులు కొత్త బస్టాండ్ వద్ద నుంచి మాత్రమే అనుమతించబడునని, ప్రజలు తమ ప్రయాణాలు కొత్త బస్టాండ్ నుంచి మాత్రమే సాగించాలని సూచించారు. నిబంధనలను ప్రతి ఒక్కరూ గమనించి పోలీసులకు సహకరించాలని పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని టేక్రియాల్ చెరువు వద్ద వినాయకుల నిమజ్జనం కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

'ఎమ్మెల్సీగా గెలిపిస్తే నిరుద్యోగుల పక్షాన నిలబడతా..'

కామారెడ్డి, సెప్టెంబర్ 15 : తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే నిరుద్యోగుల పక్షాన నిలబడుతానని అల్ఫోసిస్ విద్యాసంస్థల అధినేత రవీందర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ హోటల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను అల్ఫోసిస్ విద్యాసంస్థను ఏర్పాటు చేసి 34 సంవత్సరాల నుంచి వేల మందికి విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి పోటీచేయాలని నిర్ణయించుకున్నానని అన్నారు. నిరుద్యోగులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. గ్యాడ్యుయేట్ సభ్యులు తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. సమావేశంలో వంగపల్లి సతీశ్, రాజశేఖర్‌రెడ్డి, రవికుమార్, రమేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★అనుషా షాపింగ్‌మాల్‌లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్ (M/F), అర్హత (డిగ్రీ) సాలరీ 15,000/- Month మరియు అనుభవం గల ఎలక్ట్రిషన్ (డిప్లొమా ఎలక్ట్రిషన్) సాలరీ 15,000/- Month కావలెను. ఆసక్తిగలవారు వెంటనే ఐడి ప్రూఫ్, ఫోటో, స్టడీ సర్టిఫికేట్‌తో నేరుగా సంప్రదించగలరు.
NTZ-340395

PASSPORT LOST

★I, YELLE ADILAKSHMI W/o. DYAPA RAJU R/o.H.No.1-106, Narsanaapally(v), Kamareddy (Mdl&Dist).నా యొక్క పాస్‌పోర్ట్ నెం. T8358829 గలది.నర్సన్నపల్లి నుండి రామాయంపేటకి బైక్‌పై వెళ్లుచుండగా ఎక్కడో పోయినది. ఎవరికైన దొరికినచో సం|| 9701857040.
NTZ-340100

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
" పేరు మార్పిడి " ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అమరవీరుల స్తూపం వద్ద నివాళి

కోటగిరి, సెప్టెంబర్ 15 : కమ్యూనిస్టుల ప్రాణత్యాగాల ఫలితమే నాటి హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనమని సీసీఐ మండల కార్యదర్శి విఠల్‌గౌడ్ అన్నారు. కోటగిరిలోని అమరవీరుల స్తూపం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ పోరాట యోధులకు నివాళులర్పించారు. ఈనెల 11 నుంచి 17వ తేదీ వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరుల త్యాగాలకు గుర్తుగా వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

గోపాల్ పేట ప్రభుత్వ పాఠశాలకు

మరమ్మతులు చేయండి సారూ..!

నాగిరెడ్డిపేట, సెప్టెంబర్ 15: మండలంలోని మొదటి ఉన్నత పాఠశాల ఆదరణ లేక శిథిలావస్థకు చేరుకుంటున్నది. ఒకప్పుడు చక్కనైన మెట్లతోపాటు ఇరుపక్కలా పూలు ఇతర పెద్ద చెట్లతో కనువిందు చేసేది. అప్పటి నుంచి ఇప్పటి వరకు యాభై ఏండ్లుగా ప్రతి సంవత్సరం పదో తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రూపు ఫొటో దిగేది కూడా ఇక్కడే. కానీ ప్రస్తుతం పర్యవేక్షణ, ఆదరణ కరువై కళాహీనంగా దర్శనమిస్తున్నది. ఇక్కడ విద్యార్థులకు బోధిస్తున్నా.. కనీసం గోడలకు రంగులు కూడా వేసిన పాపాన పోవడం లేదని పూర్వ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి తరగతి గదులకు రంగులు వేయించాలని, మెట్లకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.

గోపాల్‌పేట ఉన్నత పాఠశాలలో శిథిలావస్థకు చేరిన మెట్లు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ అందజేత

కుట్టుమిషన్‌ను అందజేస్తున్న లయన్స్ క్లబ్ బాధ్యులు

నస్రుల్లాబాద్, సెప్టెంబర్ 15: బీర్కూర్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం కుట్టు మిషన్ అందజేశారు. గ్రామానికి చెందిన సింగని స్వప్నకు స్వయం ఉపాధి పొందేందుకు కుట్టు మిషన్‌ను అందజేసినట్లు వారు తెలిపారు.

కార్యక్రమంలో ల యన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు గాలయ్య, సభ్యులు ఆవారి గంగారాం, సంతోష్, రషీద్, భూషణ్, విజయ్, నాందేవ్ తదితరు లు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

నస్రుల్లాబాద్, సెప్టెంబర్ 15: బీర్కూర్ మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో పేకాట స్థావరంపై దాడిచేసి, ఎనిమిది మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. పక్కా సమాచారం మేరకు ఆదివారం పేకాట స్థావరంపై దాడిచేయగా ఎనిమిదిమంది రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారన్నారు. వారి నుంచి రూ.2,790 స్వాధీనం చేసుకున్నామని వివరించారు.

గ్యాస్ సబ్సిడీ పత్రాల పంపిణీ

బిచ్కుంద, సెప్టెంబర్ 15: మహాలక్ష్మి పథకం ద్వారా తక్కడ్‌పల్లి, పత్లాపూర్ గ్రామాల్లో పలువురికి మంజూరైన గ్యాస్ సబ్సిడీ పత్రాలను కాంగ్రెస్ నాయకులు ఆదివారం పంపిణీ చేశారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు రవిపటేల్, గ్రామ అధ్యక్షుడు ఉమాకాంత్, నాయకులు హన్మంత్‌రావు దేశాయి, నాగ్‌నాథ్ పటేల్, మాజీ ఎంపీటీసీ రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలి

లింగంపేట, సెప్టెంబర్15: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ కార్యకర్తలకు సూచించారు. మండలంలోని ఎక్కపల్లి, సజ్జన్‌పల్లి, ఎక్కపల్లి తండాల్లో ఆదివారం పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని సూచించారు. సమావేశాల్లో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చుక్కాపూర్ లో భక్తుల సందడి

మాచారెడ్డి, సెప్టెంబర్ 15: మండలంలోని చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో కొలువైన శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయానికి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా నలుమూలలతో పాటు ఇతర జిల్లాల నుంచి భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.నూతన వాహనాలకు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

అందరూ భాగస్వాములు కావాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

కామారెడ్డి/ బాన్సువాడ/ కామారెడ్డి రూరల్, సెప్టెంబర్ 15 : రాజాబహదూర్ వెంకట రామారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించనున్న పాఠశాల, హాస్టల్ ఏర్పాటులో పార్టీలకు అతీతంగా రెడ్డి కులస్తులందరూ భాగస్వాములు కావాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని లక్ష్మీదేవి గార్డెన్‌లో రాజాబహదూర్ వెంకట రామారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన రెడ్డీల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని రెడ్డి కుటుంబ సభ్యులు ఆర్థికంగా తమకు తోచిన సహాయం అందించాలని సూచించారు. తన వంతుగా రూ.25లక్షలు అందజేస్తానని తెలిపారు. సమావేశంలో శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందూప్రియ, వైద్యుడు రవీందర్ రెడ్డి, ట్రస్ట్ జిల్లా చైర్మన్ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి ప్రత్యేక వాహనాల్లో రెడ్డీలు తరలివచ్చారు.

బిచ్కుంద పోలీసులు పట్టుకున్న ఇసుక తరలిస్తున్న టిప్పర్లు

ఇసుకను తరలిస్తే చట్టపరంగా చర్యలు తప్పవు

మద్నూర్, సెప్టెంబర్15: మండలంలోని లచ్చన్ గేటువద్ద ఆదివారం ఒక ఇసుక టిప్పర్‌ను పట్టకొని సీజ్ చేసినట్టు ఎస్సై విజయ్‌కొండ తెలిపారు. మంజీరా నుంచి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నామని చెప్పారు. కర్ణాటకకు చెందిన నరేశ్ అక్రమంగా ఇసుకను తరలిస్తున్నాడని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండలం నుంచి ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే కేసు నమోదు చేయడంతోపాటు చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు..

బిచ్కుంద, సెప్టెంబర్ 15: ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని బిచ్కుంద ఎస్సై మోహన్‌రెడ్డి హెచ్చరించారు. పొతంగల్ వాగు నుంచి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న నాలుగు టిప్పర్లు, ఒక లారీని ఆదివారం ఫత్లాపూర్ గ్రామ శివారులో పట్టుకున్నట్లు తెలిపారు. వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేసినట్లు వివరించారు.